04ATP01_04ATP01.qxd 02-08-2023 PM 11:01 Page 1



# విద్యుత్ ఉద్యమం ఉధృతం చేస్తాం

## - కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేసే వరకు పోరాటం చేస్తాం - సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు, రాజారెడ్డి

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 2 ప్రభాతవార్త

విద్యుత్ ఉద్యోగులు కాంట్రాక్ట్ కార్మికులు, ఎనర్జీ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారానికి, యాజమాన్యం, ప్రభుత్వం గత 16 నెలలుగా 25 మార్లు చర్చలు జరిపి ప్రభుత్వం నుండి ఎలాంటి సానుకూల స్పందన లేనందున ఏపి విద్యుత్ ట్రేడ్ యూనియన్ స్ట్రగుల్ కమిటీ ఏర్పాటు చేశారని, అనంతపురం ఉమ్మడి జిల్లా విద్యుత్ సూపరింటెండెంట్ కార్యాలయం వద్ద బుధవారం ధర్నాలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ స్ట్రగుల్ కమిటీ యాజమాన్యానికి సమర్పించిన రెప్రజె టేషన్‌ను యదాతథంగా అమలు చేయాలన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలన్నారు. వేతన సవరణ ఒప్పందం తరువాత కూడా విద్యుత్ స్ట్రగుల్ కమిటీ పోరాటాలు చేస్తుం దన్నారు. 7న తిరుపతి కార్పోరేట్ కార్యాలయం వద్ద జరిగే ఆందోళన కార్య క్ర మానికి విద్యుత్ ఉద్యోగులు, కా ంట్రాక్ట్ కార్మికులు తరలిరావాలన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్ మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల వేతన సవరణ గత 16 నెలలు గడిచినా ప్రకటించక పోవడం చాలా అన్యాయమ న్నారు. విద్యు త్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పోరాటమే ఒక మార్గమన్నారు. విద్యుత్ సంస్థలో రెండు కార్మిక సం ఘాల వల్లే ఈ రోజు విద్యుత్ ఉద్యోగులకు నష్టం జరుగుతోందని వారు పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో సిఐటియు, ఏఐటి యుసి నాయకులు వెంకట నారాయణ, ఏటిఎం నాగరా జ్, మల్లికార్జున, విద్యుత్ మీటర్ రీడింగ్ నాయకులు రమేష్, సుబ్రమణ్యం, నల్లప్ప, చంద్ర, స్ట్రగుల్ కమిటీ జిల్లా నాయకులు మారుతి, జిలాన్, సూరి, ఇబ్రహీం, నబీరసూల్, రామచంద్ర, రమాదేవి, మధు, తదితరులు పాల్గొన్నారు.



ధర్నాలో పాల్గొన్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు, నాయకులు

# అనంతలో టిడిపి అసెంబ్లీ టికెట్లు దక్కేదెవ్వరికో..

**మొదటి పేజీ తరువాయి....**నుంచి మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం స్థానం నుంచి పరిటాల శ్రీరామ్ పోటీ చేయాలని ఆ మేరకు పార్టీ అధినేత నుంచి గ్రీన్ సిగ్నల్ పొందాలని పరిటాల కుటుంబం ఉంది. అయితే పరిటాల కుటుంబానికి కూడా ఒక అసెంబ్లీ స్థానం టికెట్ ఇస్తారని అందులో రాప్తాడు నుంచి తల్లి కొడుకులు ఒకరిని బరిలో దింపు తారని టిడిపిలో చర్చ సాగుతోంది. ఈ విషయంలో కూడా పార్టీ అధినే త చంద్రబాబు నాయుడు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు అన్నది ఆసక్తికం ాగా ఉంది. పుట్టపర్తి శాసనసభ స్థానం నుంచి మాజీ మంత్రి పల్లె రఘు నాథరెడ్డి కుటుంబానికి టికెట్ దాదాపు ఖరారు అయిట్లే. ఈ స్థానం నుంచి ఎన్ని కల బరిలో దిగాలని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి సర్వశక్తులు వడ్డుతు న్నా రు. అయితే ఈ స్థానం టికెట్ విష యం లో మాజీ మంత్రి పల్లె రఘు నాథరెడ్డి కుమారుడు పల్లె కృష్ణ కిషోం ొరెడ్డి పేరు కూడా వినిపిస్తోంది. యువ తకు అవ కాశం ఇవ్వాలనుకున్నప్పుడు పల్లె కృష్ణ కిషోర్ లేదా ఆయన సతీమణి పేరును పరిశీలించే అవకాశం లేకపోలేదు అని టిడిపిలో చర్చ జరుగుతోంది. ఉరవకొండ శాసనసభ స్థానం నుంచి టిడిపి సీనియర్ నాయ కుడు సిట్టింగ్ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌కు మళ్లీ టికెట్ దక్కుతుంది. ఆ స్థానంలో మరొ రికి అవకాశ: లేదనే చెప్పాలి. హిం దూపురం శాసనసభ స్థానం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే సినీ నటుడు నంద మూరి బాలకృష్ణకు టికె ట్టు దక్కు తుంది. అక్కడ మరొక అవకాశం లేదని చెప్పాలి. ఇకపోతే అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షులుగా పని చేస్తున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు, శ్రీ సత్యసా యి జిల్లా టీడీపీ అధ్యక్షులు బికె.పార్థసా రధిలు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని ఉన్నారు. కాలవ శ్రీనివాసులు రాయదుర్గం స్థానం నుంచి, బికె.పార్థసారధి పెనుకొండ నుంచి పోటీ చేయాలని గట్టి పట్టుదలతో ఉన్నా రు. అయితే వీరిని టిడిపి అధినేత లోక్‌సభ స్థానాల నుంచి టిడిపి తరుపున బరిలో దింపినా ఆశ్చర్య పడాల్సిన అవసరం లేదని టిడిపిలో చర్చ సాగు తోంది. అయితే మాజీ మంత్రి కాలవ శ్రీనివా సులు మాత్రం తన సన్నిహి తుల వద్ద రాయదుర్గం అసెంబ్లీ నుంచే పోటీ చేస్తాను ఈ మేరకు మా బాస్ నుంచి కూడా అనుమతి వచ్చిందని చెబుతున్నట్లు తెలియవచ్చింది. ఈ విధంగా తెలుగుదేశం పార్టీలో ముఖ్య నేతలు ఉన్న నియోజక వర్గాల్లో ఆసక్తిగా చర్చ సాగుతోంది. పార్టీ అధజనేత ాచంద్ర బాబునాయుడు ఈ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటాడో వేచి చూడాలిందే.

# మా నిధులు మాకు ఇప్పించండి

## - వాలెంటరీ వ్యవస్థ వల్ల పంచాయితీ వ్యవస్థ విచ్ఛిన్నం - కేంద్ర మంత్రిని కలిసిన పంచాయితీ రాజ్ సభ్యులు

శింగనమల, ఆగస్టు 2 ప్రభాతవార్త

మా నిధులు మాకు ఇప్పించండని కేంద్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి కపిల్ మోరేశ్వర్ పటేల్‌ను రాష్ట్ర పంచాయితీరాజ్ ఛాంబర్ సభ్యులు కలిసి వినతిపత్రం అందించారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన పంచాయితీ రాజ్ నిధులు దారి మళ్లించడంపై ఢిల్లీ కేంద్ర కార్యాలయంలో కేంద్ర పం చాయితీ రాజ్‌శాఖ మంత్రి కపిల్ మోరేశ్వర్‌పటేల్‌ను రాష్ట్ర ఎంపిలు రామ్మో హన్ చౌదరి, కనకమేడల రవీంద్ర, పంచాయితీరాజ్ జాతీయ వ్యవస్థా పకు లు వైవి బి.రాజేంద్రప్రసాద్, సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వాసు పల్లి లక్ష్మిముత్యాలరావు, పంచాయితీరాజ్ ప్రదాన కార్యదర్శి బిర్రు ప్రతా ప్‌రెడ్డిల ఆధ్వర్యంలో మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా వారు కేంద్ర మంత్రి దృష్టికి కొన్ని విషయాలను తీసుకెళ్లారు. కేంద్రం మం జూరు చేసిన 8620 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించి ందని, వీటి వల్ల రాష్ట్రంలో పంచాయితీరాజ్ వ్యవస్థ విచ్ఛిన్నం అయిందన్నారు. గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందన్నారు. గ్రామ వాలెంటరీ వ్యవస్థ ద్వారా పంచా యితీరాజ్ వ్యవస్థ విచ్ఛి న్నం అయిందన్నారు. సర్ప ంచుల అకౌంట్లలో 14, 15 ఆర్థిక సంఘం నిధులు పడిన వెంటనే క్షణాల్లో మాయం అ య్యాయన్నారు. ఇప్పటికైనా మీరు కలగజేసుకుని మా నిధులు మాకు ఇప్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయి తీరా జ్ ఛాంబర్ సభ్యులు ఏలూరురంగయ్య, దేగల కృష్ణమూర్తి, ప్రతాప్ నాయు డు, ఇస్మాయిల్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు గోనుగుంట్ల నాగ భూషణం, సర్పంచులు యుగంధర్, రవిచంద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి -మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, ఆగస్టు 2 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధయక్షులు నారా చంద్రబాబునాయుడు కదిరి నియోజకవర్గంలో పర్యటనను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గఇన్‌చార్జ్ మాజీఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. బుధవారం పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశం లో మాట్లాడుతూ.. పెన్నా-2 వంశధారపేరుతో తెలుగుదేశంపార్టీ అధినేత చంద్ర బాబునాయుడు ప్రాజెక్టుల సందర్శన కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పలు ప్రాజెక్టులు సందర్శించిన అనంతరం గురువారం కదిరి పట్టణంలో రోడ్‌షో నిర్వహించి అనంతరం మహాత్మాజ్యోతిరావు పూలే సర్కిల్‌లో బహిరంగ సభలో పాల్గొని మాట్లాడుతారన్నారు. అనంతరం జుమాన్ సర్కిల్ మీదుగా రోడ్‌షో నిర్వహి ంచి నల్లచెరువు, తనకల్లు మండ లాల మీదుగా కొక్కంటి క్రాస్‌లోని పోలేపల్లి సిద్దారెడ్డి ఫంక్షన్‌లో చంద్రబాబు బస చేస్తారన్నారు. 4వ తేది ఉదయం అన్నమయ్య జిల్లా మొలకల చెరువులో చంద్రబాబు పర్యటన ఉంటుందని తెలిపారు. అంతకు ముందు కందికు ంట చంద్రబాబు ముత్యాల చెరువు, కార్యకర్తల భోజన వసతి ప్రాంతాన్ని టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న కందికుంట వెంకట ప్రసాద్

# పెన్నహోబిళం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు నీరు విడుదల..!

## - పీఏబీఆర్‌కు రెగ్యులేటర్ శిథిలాల మధ్యలోంచే పారుతున్న నీరు - టీబీ డ్యాం నుండి కాలువకు సరిహద్దులో 500 క్యూసెక్కుల నీరు - ఐఏబీ సమావేశం తరువాతే జీబీసీకు నీటి విడుదలపై నిర్ణయం

ఉరవకొండ, ఆగస్టు 2 ప్రభాతవార్త

ఉరవకొండ మండల పరిధిలోని నింబగల్లు గ్రామంవద్దగల హెచ్‌ఎల్‌సీ హెడ్‌కు బుధవారం ఉదయం తుంగభద్ర జలాలు చే రగా ఆ నీటిని మోపిడి గ్రామంవద్ద గల హెచ్‌ఎల్‌సీ లింక్ ఛానల్ నుండి పీఏబీఆర్‌కు (పెన్నహోబిళం బ్యాలెన్సింగ్ రిజర్వా యర్) విడుదల చేస్తున్నారు. కూలిపోయిన రెగ్యులేటర్ శిథిలాల మధ్య లోంచే అతికష్టం మీద నీరు ముందుకు పారుతోంది. జూలై 28న కర్నాటక రాష్ట్రంలోని తుంగభద్ర జలాశయం నుండి హెచ్‌ఎల్‌సీ కాలు వకు నీటిని విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమం లోనే ప్రధాన కాలువకు రాష్ట్ర సరిహద్దు బొమ్మనహాల్ 105 కిలో మీటరువద్ద 500 క్యూసె క్కుల మేర నీరు వస్తోంది. ఈక్రమ ంలోనే కాలువలో వస్తున్న నీరు మొత్తాన్ని పీఏబీఆర్ మళ్లిస్తున్నారు. కాగా మోపిడి లింక్ ఛానల్‌వద్ద పీఏబీఆర్ రెగ్యు లేటర్ గత రెండేళ్ల క్రితం పూర్తిగా కూలిపోగా అధికారులు కనీసం వాటి శిథిలాలను కూడా తొలగించక పోవడం తో రాళ్లు రప్పలు, షట్ట ర్ల అవశేషాలు మధ్యలోంచే పీఏబీఆర్ కాలువలో నీరు పారుతోంది. హెచ్ ఎల్‌సీ డీఈఈ మద్దిలేటి 'ప్రభాతవార్త'తో మాట్లా డుతూ రేపటికి బార్డర్ వద్ద 1,000 క్యూసెక్కుల నీరు విడుదల అవుతుందని ఆ తరువాత ఉన్నతాధికారుల నిర్ణయం మేరకు ఎం పీఆర్‌కు నీటిని విడుదల చేస్తామన్నారు. ఇదిలావుండగా కర్నాటక రాష్ట్రం లోని తుంగ భద్ర జలాశయం పూర్తి నీటి సామర్థ్యం 105.788 టీఎంసీలు కాగా ప్రస్తుతం 81.540 టీఎంసీలు (1626.51 అడుగులు) నీరు నిల్వ ఉండగా ఎగువ నుండి 28,600 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా 2,099 క్యూసెక్కుల నీరు అవుట్‌ఫ్లో వెళుతోంది. కాగా హెచ్‌ఎల్ సీకు అనుబంధ ంగావున్న జీబీసీ (గుంతకల్లు బ్రాంచి కెనాల్)కు నీటి విడుదలపై రెండు మూ డు రోజుల్లో జరిగే ఐఏబీ సమావేశంలో నిర్ణయం తీసుకుంటారని అధికార వర్గాల ద్వారా తెలిసింది.



మోపిడి గ్రామంవద్ద హెచ్‌ఎల్‌సీ కాలువలో తుంగభద్ర జలాల దృశ్యం



నీరు ముందుకు వెళ్లేందుకు కూలిపోయిన రెగ్యులేటర్ శిథిలాల అడ్డంకిగా మారిన దృశ్యం

# శిలాఫలకాలకే పరిమితమైన చంద్రబాబు..!

## హంద్రీ-నీవా కాలువ ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

ఆత్మకూరు ఆగస్టు 2 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో ఆత్మకూరు సమీపాన హంద్రీ-నీవా పథకం శిలాఫలకాలకే పరిమితమయ్యాడని రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆరోపిం చారు. బుధవారం ఆత్మకూరు సమీపంలోని హంద్రీనీవా కాలువ ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాయలసీమ ప్రజలకు మోసం చేసిన పెద్ద మోసగాడు చంద్రబాబు నాయుడని ఎద్దేవచేశారు. నిధులు పారి ంచాలనే తపన చంద్రబాబుదని, నీళ్ళు పారించాలనే తపన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిదని పేర్కొన్నారు. ఎందుకు శిలాఫకాలు వేశారు, ఎందుకు పను లు చేయలేకపోయిరో చంద్రబాబు చెప్పాలన్నారు .1996లో హంద్రీనీవా నిర్మాణం కోసం ఉరవకొండలో శిలాఫలకం వేశారని, 1999 సంవత్సరంలో ఎన్నికలకు ముందు 1998లో ఆత్మకూరు సమీపంలో హందీనీవా పథకానికి సంబందించిన శిలాఫలకం వేశారు. పేరూరు డ్యాంకు నీళ్ల ఇస్తామని 2019 లో ఎన్నికల ముందు శిలాఫలకం వేశారు. ఇలా శిలాఫలకాలు వేయడం వీలైన ంత నిధులు పారించడం తప్ప నీళ్ల పారిం చలేదని, చంద్రబాబు ఏ ప్రాజెక్టు నూ తెచ్చింది లేదు, పూర్తి చేసింది లేదని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మండిపడ్డారు. లోకేష్‌బాబు పాదయాత్ర చేసుకుంటూ వచ్చాడు, ఆయన రాయలసీమ దాటేదాక మేఘాలు పారిపోయాయి. తీరా విత్తనాలు వేసుకోవ ాల్సిన సమయంలో వర్షాలు రాక రైతులు తీవ్ర ఇబ్బం దులు పడుతు న్నారని, ఆయ న రాయలసీమ దాటిన తర్వా త వర్షాలు పడ్డాయ న్నారు. చంద్రబాబు వస్తే కరువు కరాళ నృత్యం చేస్తుం దనే ఇమేజ్ ఉంది, ఇలాంటి సమయ ంలో ఆయన వస్తే వర్షాలు రాకుండాపోతాయనే భయంగా ఉందన్నారు. రాయలసీమ ప్రజలును మోసం చేసిన పచ్చి మోస గాడు చంద్రబాబు నాయుడని, ఎన్నికల సమ యంలోనే చంద్రబాబుకు రైతులు ,ప్రాజె క్టులు గుర్తుకు వస్తాయని మండిపడ్డారు. రాజ శేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమ యంలో శిలాపలకాలు వేసి మొదటి దశ పనులు పూర్తి చేసిన హంద్రీనీవా పనులును చూడం డని, మీరు వేసిన శిలాఫలకం వేసిన బోర్డు ఉంది దానిని కూడా పరిశీలిం చాలని, ప్ర జలకు సమాధానం చెప్పాలని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వరల క్ష్మి, ఎంపిపి హేమలత, వైసీపీ చంద్రశేఖర్, గ ోపాల్‌రెడ్డి, బాల పోతన్న, కొండా ొఒడ్డి, వన్నూరప్ప, అంజినప్ప, శివరెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి నాయకులు పాల్గొన్నారు



చంద్రబాబు పాలనలో వేసిన శిలాఫల కంను చూపుతున్న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

# పుస్తకాలు లాక్కొని దళిత విద్యార్థినిను స్కూల్ నుండి గెంటేసిన యాజమాన్యం..!

## - ప్రభుత్వం ఉచిత సీటు మంజూరు చేసినా ఫీజుల కోసం యాజమాన్యం వేధింపులు - పుస్తకాలకు రూ.3,300 కట్టించుకొనికూడా వాటిని లాక్కొని ఇంటికి గెంటేసిన దైన్యం - ఆమిద్యాలలోని బెతస్థ పాఠశాలపై చర్యలు కోరుతూ ఎంఈఓకు బాలిక తండ్రి పిర్యాదు

ఉరవకొండ, ఆగస్టు 2 ప్రభాతవార్త

తాము చెప్పిన ఫీజు చెల్లించలేదన్న అక్కసుతో ఆమిద్యాల గ్రామంలోని బెతస్థ పాఠశాల యాజమాన్యం 2వ తరగతి చదువుతున్న దళిత చిన్నారి జాహ్నవి నుండి పుస్తకాలు సైతం లాక్కొని పాఠశాల నుండి బయటకు గెంటేసిన దారుణ ఘటన రెండు రోజుల క్రితం జరిగింది. బాలిక తండ్రి రాకెట్ల గ్రామానికి చెందిన మాదిగ పామన్నగారి ఓబులేసు బుధవారం మండల విద్యాధికారి హెచ్.ఈశ్వరప్పకు పాఠశాల యాజమాన్యంపై చర్యలు కోరుతూ రాతమూలకంగా పిర్యాదు చేశారు.

**వివరాల్లోకి వెళితే...**మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలో చిల్లరకొట్టు పెట్టుకొని జీవిస్తున్న ఓబులేసు కుమార్తె జాహ్నవికు మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలోని బెతస్థ పాఠశాలలో గత ఏడాది ప్రభుత్వం షెడ్యూల్ 12-సి కింద 1వ తరగతిలో ఉచిత సీటు మంజూరు చేయగా అందులో చేర్చా డు. విద్యార్థిని పాఠశాలలో చేరిన మరుసటి రోజు నుండే యాజమా న్యం వేధింపులు మొలయ్యాయి. దీంతో మొదటి సంవత్సరంలో యూనిఫా రమ్, పుస్తకాలకు అష్టకష్టాలుపడి 3,000 రూపాయలు చెల్లించాడు. ప్రస్తుతం విద్యార్థిని 2వ తరగతిలోకి రాగా మళ్లీ వేధింపులు మొదలయ్యాయి. ఫీజు 9,500 రూపాయలు, పుస్తకాలకు 3,500 రూపాయలు, బస్సు కోసం 5,500 రూపాయలతోపాటు 1వ తరగతికి చెందిన ఫీజు బకాయి మరో 9,500 రూపాయలు కూడా కట్టాలని యాజమాన్యం డిమాండ్ పెట్టారు. తన కుమార్తెకు ప్రభుత్వం ఉచిత సీటు ఇస్తే అన్నీ పాఠశాలే భరించాలి కదా ఇవన్నీ ఎందుకు కట్టాలని ప్రశ్నించగా కట్టేతీరాలని తేల్చి చెప్పడంతో విష యాన్ని ఎంఈఓ దృష్టికి తీసుకెళ్లినట్లు విద్యార్థిని తండ్రి చెప్పాడు. అయితే ఎంఈఓ సూచనల మేరకు ఫీజు 5,000 రూపాయలు, పుస్తకాలకు 3,500 రూపాయలను కట్టించుకునేలా యా జ మాన్యం ఒప్పుకుందన్నారు. ఈక్రమంలోనే ఫీజు 5,000 రూ పాయలతో పాటు పుస్తకాలకు 3,300 రూపాయలు కట్టినా సం తృప్తి చెందని యాజమాన్యం ఈ నెల 1వ తేదీన తన కుమార్తె జా హ్నవి నుండి పుస్తకాలు లాక్కొని పాఠశాల నుండి బయటకు గెంటేశారని తండ్రి ఓబులేసు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. పాఠశాల యాజ మాన్యాన్ని ఎందుకు గెంటేశారని ప్రశ్నించగా మేము చెప్పిన ఫీజులు మొత్తం చెల్లించాలని లేకుంటే మీ పాపను డ్రాప్ అవు ట్‌లో చూపి స్తామని చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ప్రభుత్వం ఉచిత సీటు కేటాయించినపుడు పాఠ శాలలో అన్ని సౌకర్యాలతో విద్యాబో ధన చేయాల్సి ఉంటుందని ఇక్కడ మాత్రం బెతస్థ పాఠశాల యాజమాన్యం నిబంధనలను పక్కన బెట్టి నిర్ధాక్షి ణ్యంగా వ్యవహరిస్తోందని వాపోతున్నాడు. ఫీజుల కోసం పాఠశాల యాజమాన్యం వేధింపులు మొద లవ్వగానే విష యాన్ని ఎంఈఓ దృష్టికి తీసుకెళ్లినా ఆయన సరిగా స్పందిం చలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. జిల్లా కలెక్టర్, విద్యాధికారి స్పందించి పేద కుటుంబానికి చెందిన తన కుమార్తెకు న్యాయం చేయాలని వేడుకొంటున్నాడు.

**పాఠశాల యాజమాన్యం వివరణ: :**

ఈ విషయమై సదరు బెతస్థ పాఠశాల కరెస్పాండెంట్ షేక్ బెన్సన్, హెచ్‌ఎం షహనాజ్‌లను 'ప్రభాతవార్త' ఫోన్‌లో వివరణ కోరగా తాము విద్యార్థినిను పాఠశాల నుండి బయటకు గెంటేయలేదని బుకాయించారు. మాకు మీ అమ్మాయికు చెందిన ఫీజు రీయంబర్స్ మెంట్ ఇప్పటికీ ప్రభుత్వం నుండి రాలేదని మీకు అమ్మఒడి డబ్బులు పడ్డాయికదా ఫీజు కట్టాలని మాత్రమే అడిగామని చెప్పుకొచ్చారు.



తన కుమా ర్తె జాహ్నవిను బయటకు గెంటేశారని చూపుతున్న తండ్రి ఓబులేసు

# సీఎం జగన్ వల్లే మహిళా సాధికారత

## - మహిళా సంక్షేమంతోనే సామాజిక స్వాతంత్ర్యం - మహిళలకు అన్నలా జగన్ అండగా ఉంటున్నారు.. - గతంలో హామీలిచ్చి చంద్రబాబు మోసం చేశారు..- పచ్చమీడియా దుష్ప్రచారాన్ని ప్రజలు పట్టించుకోవడం లేదు - గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ



సంక్షేమ పథకాల కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే, జడ్పి చైర్మన్

పెనుకొండ, ఆగస్టు 2 ప్రభాతవార్త

రాష్ట్రంలో మహిళా సాధికారత సిఎం జగన్ వల్లే సాధ్యమవుతోందని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ తెలిపారు. ప్రతి అడుగులోనూ సీఎం వైఎస్ జగన్ మహిళలకు ఓ అన్నలా.. తమ్ముడిలా అండగా నిలబడ ుతు న్నారని ఆయన కొనియాడారు. బుధవారం పెనుకొండ మండలం దుద్దే బండ పంచాయితీ పరిధిలోని చంద్రగిరి, గొల్లపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మంగమ్మ, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మలతో కలిసి గడప గడపకు తిరుగుతూ ప్రజా సమస్య లు తెలుసుకుంటూ నవరత్నాలు అర్హులైన వారికి అందుతూన్నయో లేదో ప్రజల నుంచి ఆరాతీశారు. పథకాలు అందని వారు తన దృష్టికి తీసుకురా వాలని కోరారు. గడిచిన నాలుగేళ్లలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా అం దిన లబ్దిని ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని, ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చినట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రతి పథకం అర్హులైన లబ్ది దారులకు అందజేస్తున్నామనారను. నాడు చంద్రబాబునాయుడు డ్వాక్రా రుణ మాఫీ పేరుతో మహిళలను నమ్మించి మోసం చేస్తే.. సీఎం జగన్ అడుగడుగునా అండగా నిలబడ్డారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో మంచి వర్షాలు కురుస్తున్నాయని రిజర్వాయర్లు చెరు వులు నీటితో కళకళలాడుతున్నాయన్నారు. రైతాంగం పూర్తిస్థాయిలో సం తోషంగా ఉందని ఆయన తెలి పారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శివశంకరప్ప, జడ్పి టిసి గుట్టూరు శ్రీరా ములు, ఎంపిపి గీత రామ్మోహన్‌రెడ్డి, సర్పంచు గౌతమి, మండల పార్టీ కన్వీనర్ నాగలూరు బాబు పెనుకొండ పట్టణ కన్వీనర్ బో య నరసింహులు, నాయ కు లు వైశాలి జయప్ప, శ్రీకాం త్‌రెడ్డి, ప్రకా ష్‌రెడ్డి, రెవెన్యూ, పంచా యితీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ తదితర శాఖల అధికారులు, సచివాలయ సిబ్బం ది, వైఎస్‌ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# స్రవంతి కుటుంబానికి అండగా టీడీ 'కిట్టు'

## - రూ.50వేలు ఆర్థికసాయం అందజేసిన టీడీ క్రిష్ణసుమన్‌రెడ్డి



స్రవంతికి ఆర్థికసాయం అందజేస్తున్న టీడీ క్రిష్ణసుమన్‌రెడ్డి

నల్లమాడ, ఆగస్టు 02 ప్రభాతవార్త,

వైఎస్సార్‌సీపీ యువనాయు కులు టీడీ క్రిష్ణసుమన్‌రెడ్డి(కిట్టు) తన దాతృత్వాన్ని చాటుకున్నారు. తల్లి మృతి చెందగా అనారోగ్యంతో మంచాన పడిన తండ్రి బరువు బా ధ్యతలు చూసుకుంటూ ఆ కుటుం బానికి పెద్ద దిక్కుగా మారిన పదేళ్ళ చిన్నారి స్రవంతి కుటుంబానికి అం డగా వైఎస్సార్‌సీపీ యువనా యు కులు టీడీ క్రిష్ణసుమన్‌రెడ్డి(కిట్టు) సోదరుడు టీడీ కేశవరెడ్డితో కలిసి బుధవారం ఈ కుటుంబాన్ని పరామర్శించి రూ.50వేలు ఆర్థికసాయం అంద జేశారు. అమడగూరు మండలం పేరంవాండ్లపల్లి నుంచి ఐదేళ్ళ క్రితం నల్ల మాడకు వలస వచ్చిన సూర్యనారాయణ, లక్ష్మిదేవి దంపతులు నల్లమాడ క్రాస్ సమీపంలో గుడారంలో ఏర్పాటు చేసుకొని అందులో తలదాచుకుం టున్నారు. వీరికి పదేళ్ళ కుమార్తె స్రవంతి సంతానం. సూర్యనారాయణ రెండు సంవత్సరాల క్రితం కొబ్బరి చెట్టు మీద నుంచి కింద పడడంతో పను లకు వెళ్లలేక ఇంటికే పరిమితం అయ్యాడు. భార్య లక్ష్మిదేవి కూలీ పనులు చేస్తూ భర్త, కుమార్తెను పోషించేది. విధి వక్రించి అనారోగ్యంతో గత సంవ త్సరం జులై 5న లక్ష్మి దేవి(36) మృతి చెందింది. తల్లి మృతి చెందడంతో తండ్రికి సఫర్యలు చేసే భారం కుమార్తె స్రవంతిపై పడింది. సోషల్ మీడి యా ద్వార ఈ విషయం తెలుసుకున్న టీడీ క్రిష్ణసుమన్‌రెడ్డి బుధవారం నల్లమాడకు విచ్చేసి చిన్నారి స్రవంతి కుటుంబాన్ని పరామర్శి రూ.50వేలను అందజే యడంతో పాటు తనవంతు సహాయసకారాలు అంద ాజేస్తామని తెలిపారు. ఇదివరకు కరోనా క్రిష్ట సమయంలో ప్రజలకు నల్లమాడ పంచా యితోని 18 గ్రామాల ప్రజలకు ఉచితంగా కూరగాయలు పంపిణీ చేశారు. ఎవరు ఆపదలో ఉన్నా తనదృ ష్టికి వస్తే వారికి తనవంతు సహాయసహ కారాలు అందిస్తూ టీడీ కిట్టు ప్రజ ల్లో గుర్తింపు పొందారు. ఆయన వెంట బాలాజీ స్కూల్ వెంకటరెడ్డి, కోన పల్లి నరసింహారెడ్డి, టీడీ పృధ్వీ, సుధాకర్‌రెడ్డి, రామాం జినేయులు, గణేష్, దావూద్ తదితరులు ఉన్నారు.

# మైనార్టీలకు అన్ని వేళలా అండగా ఉంటాం

## - ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం,ఆగస్టు 2,ప్రభాతవార్త:

నియోజవక్గంలోని మైనార్టీలకు వైసీపీ ప్రభుత్వం అన్ని వేళలా అండగా ఉంటుందని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరా మిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మున్సిపాలిటిలో మైనార్టీలను గుర్తించి మున్సిపల్ వైస్ చైర్మన్ -2గా షేక్ శంషాద్ బేగమ్‌ను ఎంపిక చేయడం పట్ల పట్టణ మైనార్టీ నాయకులు బుధవారం కొత్తపేట ఉషోదయ స్కూల్ నుండి ఎమ్మెల్యే ఇంటి వరకు ర్యాలీ నిర్వహించారు. మైనార్టీనాయకులు మాట్లాడు తూ మున్సిపాలిటిలో మైనార్టీలకు స్థానం కల్పించినందుకు మాకు ఎంతో సంతోషంగా ఉందనీ వైసీపీ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

